గ్రామాలను ఫోర్త్ సిటీలో కలపాలి

- తొమ్మిది పంచాయతీలను చేర్చాల్సిందే..
- ఎమ్మెల్యే సబితారెడ్డికి వినతిపత్రం అందజేత

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

కందుకూరు, మార్చి 18: కందుకూరు మండలాన్ని విడదీస్తే సహించేది లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి తెలిపారు. ఫోర్త్ సిటీలో తొమ్మిది గ్రామాలను కలుపుకపోవడం సమంజసం కాదని పేర్కొన్నారు. మంగళవారం శ్రీనగర్‌కాలనీలోని ఆమె నివాసానికి అఖిలపక్షం నాయకులు వెళ్లి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు మండలం లో ఫోర్త్‌సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందనారు.మండలం లోని 35 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 26 పంచాయతీలు కలుపుతూ మిగిలిన తొమ్మిది నేదునూరు బాచుపల్లి, జైత్వారం. పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి మురళినగర్‌తో పాటు గిరిజన పంచాయతీలను కలపకపోవడం శోచనీయమన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలు కలిసి ఉండాలని విడదీయడం సమంజసం కాదని పేర్కొన్నారు. దీంతో అభివృద్ధి కుంటుపడుతుందని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఫోర్తుసిటీ పేరిట రాజకీయం చేయవద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లాలోని ఇతర మండలాల్లోని అన్ని గ్రామాలను కలిపిన తర్వాత ఇతర మండలాల గ్రామాలను కలపాలని సూచించారు. మండలాన్ని విడదీస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పంతాలు పట్టింపులకు పోకుండా ప్రజల అభీష్టం మేరకు ఆ గ్రామాలను విలీనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కాసులు రామకృష్ణారెడ్డి, యాలాల శ్రీనివాస్, బుడొల్ల శ్రీనివాస్, సర్గారి బాల్‌రెడ్డి, అంకగాళ్ల కుమార్, ఆనేగౌనీ దామోదర్‌గౌడ్, పిట్టల పాండు, ఎగిడి శెట్టి నరేష్, ఉన్ని వెంకటయ్య, కొంతం లింగారెడ్డి, రూప్ చందర్, రాకేష్‌గౌడ్, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, వెంకటేష్ ,బావిరెడ్డి, నరసింహ, పడమటి శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, గణేష్, మనోహర్, ఆయా గ్రామాల, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు 20లోపు దరఖాస్తు చేసుకోవాలి

కందుకూరు, మార్చి 18: మండల పరిధిలోని నేదునూరులో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో చేరడానికి ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరాన్నిగా ను ప్రవేశించడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఫీజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు, రూ.125లు. ఓసీలకు రూ. 200లు చెల్లించాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 27 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీరికి పదో తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఆమె కోరారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చొరవతోనే రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ

వనస్థలిపురం, మార్చి 18: సాహెబ్‌నగర్ కలాంలోని సర్వే నంబర్ 201/1లో రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణకు సహకరించిన అటవీ శాఖ అధికారులకు బీఆర్ఎస్ బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం వారిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చొరవతోనే రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ జరిగిందన్నారు. సమస్య వచ్చిన వెంటనే పలుమార్లు అధికారులతో చర్చించడంతోపాటు, అరణ్య భవన్‌కు వెళ్లి స్వయంగా ఉన్నతాధికారులను ఒప్పించడం జరిగిందన్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన అటవీశాఖ అధికారులు రిజిస్ట్రేషన్‌లను పునరుద్ధరించాలని సబ్ రిజిస్ట్రార్కు లేఖ రాశారని తెలిపారు. ప్రజలు ఎలాంటి అధైర్యపడవద్దని, ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని తెలిపారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానం

ఎమ్మెల్యేని ఆహ్వానిస్తున్న మహిళా మండలి ప్రతినిధులు

ఆర్కేపురం, మార్చి 18: అష్టలక్ష్మి మహిళా మండలి ఏర్పడి 25 ఏండ్లు గడిచిన సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి హాజరుకావాలని అష్టలక్ష్మి మహిళా మండలి ప్రతినిధులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ నెల 23న ఆర్కేపురం వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

సైదాబాద్ పూసల బస్తీలో తాగునీటి సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొత్త కాపు అరుణ తదితరులు

సైదాబాద్ మార్చి 18: వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పూసలబస్తీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో జలమండలి అధికారులతో కలిసి తాగునీటి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికంగా కొంతకాలంగా నీటి కాలుష్యం ఏర్పడుతుందని, బస్తీవాసులు సమస్యను తన దృష్టికి తెచ్చారని, జల మండలి అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శ్రవణ్‌కుమార్, లైన్‌మన్ ప్రవీణ్, బస్తీ నాయకులు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సమాజంలో నూ వివక్షతే

మహిళా సాధికారత అవార్డు 2025 అందుకుంటున్న ఉషాకిరణ్

చంపాపేట, మార్చి 18: ఆధునీకత ఎంత పెకిగినా మహిళలపై దాడులు ఆగడం లేదు, వారి పట్ల వివక్షత తొలగడంలేదని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యామిని స్టూడియోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ సాంస్కృతిక కార్యదర్శి కనకతార సారధ్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. విద్యా, సంక్షేమం, సమాజం, రాజకీయ రంగాల్లో మహిళా సాధికారత అవార్డు-2025ను రవీంద్రభారతిలో ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీహీరో సుమన్ హాజరై అవార్డు గ్రహీత నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లబాయ్ ఉషాకిరణ్‌కు అందజేశారు. అనంతరం ఉషాకిరణ్ మాట్లాడుతూ అవార్డుతో తనకు బాధ్యత మరింత పెరిగిందన్నారు. మహిళలు స్వతంత్రంగా ఎదగడం చాలా కష్టమైనప్పటికీ, పురుషుడి సహకారం అందితే ఎంతో ఎత్తుకు ఎదుగుతారు పేర్కొన్నారు. కనకతారతోపాటు వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దళితుల భూమి కబ్జా కాకుండా చూడండి

- నాదర్‌గుల్‌లోని 197 సర్వే నంబర్‌లో ఇతరులకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు
- మున్సిపల్ కమిషనర్‌కు భూబాధితుల వినతిపత్రం

బడంగ్‌పేట్, మార్చి 18: బాలాపూర్ మండల పరిధిలోని నాదర్‌గుల్ సర్వే నంబర్ 197లో ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని భూబాధితులు హరికృష్ణ, గణేష్, రాములు, సుధాకర్, యాదయ్య, భిక్షపతి, సంజీవ్ కుమార్ తదితరులు బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 197లో ఉన్న ప్రభుత్వ భూమిని 1964 ప్రభుత్వం నాదర్‌గుల్ దళితులకు కేటాయించిందని వారు పేర్కొన్నారు. దళితులకు ఇచ్చిన భూమిలో ఇతరులకు ఇంటి అనుమతులు ఇలా ఇస్తారని ప్రశ్నించారు. డోర్ నంబర్లు జారీ చేస్తున్నట్లు తెలుస్తుందని కమిషనర్‌కు వివరించారు. ప్రొబిటెడ్‌లో ఉన్న భూమిలో ఎల్ఆర్ఎస్ ఎలా అనుమతిస్తారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 197 సర్వే నంబర్‌లో ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని వారు తెలిపారు. దళితులకు చెందాల్సిన భూమిని అక్రమంగాలో కాజేయాలని చూస్తున్నారని వారు అన్నారు. అలాంటివారికి మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ ఇంటి అనుమతులు జారీ చేశారని పేర్కొన్నారు. 197లో ప్రభుత్వ భూమి కూడా ఉందన్నారు. అధికారులు మాత్రం ఇష్టానుసారంగా హనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అసైన్డ్ భూమి అమ్మడానికి కొనడానికి వీలు లేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంతమంది కావాలని దళితుల భూమిపై కన్నేశారని పేర్కొన్నారు. సర్వే నంబర్ 197లో ఉన్న భూమి ఆక్రమణలకు గురికాకుండా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. గతంలో ప్రభుత్వం పేద దళితులకు ఇచ్చిన భూమిని కాపాడాలని వారి విజ్ఞప్తి చేశారు. కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో మున్సిపల్ అధికారులు అనుమతులు ఇస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని భూ బాధితులు పేర్కొన్నారు.

దాచేపల్లి తన్వితకు బ్లాక్ బెల్ట్

మన్సురాబాద్, మార్చి 18: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన కరాటే పోటీల్లో మనసురాబాద్ కు చెందిన డి. తన్విత ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించింది. ప్రముఖ సినీనటుడు సుమన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై బ్లాక్ బెల్ట్ సాధించిన తన్విత తో పాటు ఇతరులకు బ్లాక్ బెల్ట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం ముఖ్యంగా బాలికలు కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయసులోని కరాటేలో అత్యంత నైపుణ్యం కనబరిచి బ్లాక్ బెల్ట్ సాధించడం ఎంతో అభినందనీయమన్నారు. బ్లాక్ బెల్ట్ సాధించిన దాచేపల్లి తన్విత ను పలువురు అభినందించారు.

ప్రజలు తిరగబడతారనే పోలీసుల పహారా

సెంట్రల్ బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి

మన్సురాబాద్, మార్చి 18: ప్రజలు తిరగబడతారన్న భయంతోనే కాలనీలకు ఒంటరిగా వెళ్లలేక పోలీసుల పహారాలో బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి శంకుస్థాపనలు చేస్తున్నాడని ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు జక్కిడి రఘువీర్‌రెడ్డి ఆరోపించారు. మనసురాబాద్ డివిజన్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను తిరిగి మళ్లీ శంకుస్థాపన చేసేందుకు వచ్చిన కార్పొరేటర్‌ను ప్రశ్నించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ కార్యకర్తలను గంజాయి బ్యాచులంటూ ఆరోపణలు చేశాడన్నారు. గంజాయి బ్యాచులు, బ్రోతల్ హౌస్ నిర్వాహకులు, గ్యాంబ్లింగ్ ఆట నిర్వాహకులంతా బీజేపీ కార్పొరేటర్ ప్రధాన అనుచరులేనన్న విషయం ఆయన గుర్తుంచుకొని మాట్లాడితే బాగుంటుందని తెలిపారు. కార్పొరేటర్ అనుచరులపైనే ఇలాంటి కేసులు ఉన్నాయని త్వరలో వాటన్నిటి ఆధారాలను బయటపెడతామని హెచ్చరించారు. ఇంటిముందు ఇటుక, ఇసుక పడితే ప్రజలను పీడించుకు తింటున్న కార్పొరేటర్ ఆయన పీఏ బాగోతాన్ని త్వరలో బయటపెడతానన్నారు. శంకుస్థాపనలు చేసిన పనులకు తిరిగి శంకుస్థాపనలు చేసేందుకు వచ్చిన వారిలో మనసురాబాద్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రమే ఉన్నారని, అదే కార్పొరేటర్ పదేండ్ల క్రితం నుంచి తన వద్ద పనిచేసి మానేసిన డ్రైవర్లను పిలిపించుకున్నాడని ఆరోపించారు. ప్రజాబలం లేకనే రౌడీ మూకలను పిలుచుకొని కుటిల రాజకీయాలకు పాల్పడుతున్నాడని ఆరోపించాడు. పోలీసు పహారాల్లో తిరిగే కార్పొరేటర్ ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడని ప్రశ్నించాడు. చిన్న చెరువును తాము కబ్జా చేశామని మధుయాష్కి ఆరోపణలు చేశాడని, ఈ విషయంపై ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని అన్నారు. సర్వే నంబర్ 93తో పాటు, చిన్న చెరువు పరిసరాల్లోని భూములపై సర్వే చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సతీష్‌కుమార్, రామాచారి, అఖిల్ యాదవ్, నరి లింగం, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి పూజ

ఎల్బీనగర్, మార్చి 18: పీ అండ్ టీ కాలనీలో సీతారామచంద్రస్వామి ఆలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా విఘ్నేశ్వరుడికి విశేష అభిషేకం, పూజలు నిర్వహించారు. మాజీ కేంద్రమంత్రి ఎస్.వేణుగోపాల చారి దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని ఆలయాల్లో సంకష్ట హర చతుర్థి విశేష అభిషేకం, వ్రతాలు నిర్వహిస్తున్నారని, విఘ్నేశ్వరుని అనుగ్రహం వల్ల ప్రభుత్వం చేపడుతున్న అన్ని కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగాలని తెలిపారు. ఆలయ చైర్మన్ బానగిరి నాగరాజు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో మునిపల్లె శ్రీనివాస్, వక్కలంక శ్రీనివాస్, ఎన్.రఘునందన్, పవన్‌కుమార్, సుజాత, లక్ష్మి, జయమ్మ, శశికల, శంకర్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్త్‌లో విలీనం చేసేవరకూ పోరాటం

అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

బడంగ్‌పేట్, మార్చి 18: మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మంగళవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ నుంచి మనోహర్, యాదయ్య, బీజేపీ నుంచి జంగయ్య, దర్శన్, కాంగ్రెస్ నుంచి కిషోర్, రాజునాయక్, మల్లేష్, సీపీఐ నుంచి దత్తునాయక్, సీపీఎం నుంచి రవి అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు రఘుపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గత కొన్నేండ్ల నుంచి మహేశ్వరం అభివృద్ధికి దూరంగానే ఉందని అఖిలపక్ష నాయకులు సమావేశంలో వెల్లడించారు. మహేశ్వరంలో ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలని ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం వల్ల అన్యాయం జరిగిందన్నారు. మహేశ్వరంలో భాగమైన తుక్కుగూడను వేరు చేశారన్నారు. ప్రభుత్వం ఫోర్త్ సిటీలో అభివృద్ధి చేయాలని చాలా గ్రామాలను తీసుకున్నారని, మహేశ్వరంలో ఉన్న అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. విలీనం చేసే వరకు అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే పోరాటానికి ప్రజలు, అన్ని పార్టీలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్త్ సిటీలో కలిపేవరకు ఉద్యమం ఆగదన్నారు. కోసం జేఏసీని ఏర్పాటు చేసి సీనియర్ జర్నలిస్టు రఘుపతిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. మండలంలో ఉన్న అన్ని పార్టీలను, వివిధ ప్రజా సంఘాలను, కుల సంఘాలను సమన్వయం చేసి ఫ్యూచర్ సిటీలో వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరు సంఘీభావం ప్రకటించాలని తెలిపారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలు లేకుండా చూడాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

కందుకూరు, మార్చి 18: ఓటర్ల జాబితాలో అవకతవలకు లేకుండా లేకుండా చూడాలని ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. అవసరం ఉన్న చోట నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు . ఎక్కడెక్కడ పోలీస్ కేంద్రాల అవసరమం ఉన్నాయో, సూచించాలని కోరారు. ఓటర్ల పెరుగుదలకు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. ఓటర్ల జాబితాలో మార్పు చేర్పులతో పాటు మృతి చెందిన వారి పేర్లను సూచిస్తే తొలగిస్తామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాకు సహకరించాలని కోరారు .కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల చాకలి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ యాదయ్య, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

శాలివాహన నగర్ పార్కు పరిశీలన

శాలివాహననగర్ పార్కులో యూబీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లను పరిశీలిస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్ పేట, మార్చి 18: పార్కుల్లో సందర్శకులు వ్యర్థాలను చెత్త డబ్బాల్లోనే వేయాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి అన్నారు. యూబీడీ ఆధ్వర్యంలో శాలివాహననగర్ పార్కులో ఏర్పాటుచేసిన చెత్త డబ్బాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కులు చెత్తా, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేందుకు, ఎప్పటికప్పుడు తొలగించేందుకు వీలుగా చేత డబ్బాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సందర్శకులకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని పనిచేయలా పార్కులను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. ముసారాంబాగ్ డివిజన్లోని అన్ని పార్కులకు కలిపి 40కి పైగా డస్ట్ బిన్లు మంజూరైనాయని, సలీంనగర్-1, 2, తేజ్‌నగర్, హిల్ వ్యూ పార్కుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. మిగతా పార్కుల్లో త్వరలో ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో యూబీడీ విభాగం సూపర్వైజర్ కృష్ణ, పరశురాం, దినేష్, ఉమేష్ పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదంపై హర్షం

సలీంనగర్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకార్ శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు

మలక్ పేట, మార్చి 18: విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కోటకు సంబంధించిన బీసీ బిల్లు శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం పొందడం చాలా సంతోషదాయకమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకార్ శ్రీనివాస్ అన్నారు. బిల్లు ఆమోదం పొందడాన్ని హర్షిస్తూ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సలీంనగర్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ త్వరలోనే సీఎం అఖిలపక్షాన్ని ఢిల్లీకు తీసుకెళ్లన్నారని ఆయన తెలిపారు. ఇది చరిత్రాత్మకమైన విజయమని పేర్కొన్నారు. బిల్లు ఆమోదం పొందడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకుంటున్నారని పార్టీ ముసరాంబాగ్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు డివిజన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, చక్రపాణి, రాహుల్‌సింగ్, షాహిద్ ఖాన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ సింగ్ షకిల్, సాయిరాం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

అంబేద్కర్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

ఆర్కేపురం, మార్చి 18: ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పాదయాత్ర చేశారు. గుడ్ మార్నింగ్ సరూర్నగర్‌లో పేరుతో మంగళవారం అంబేద్కర్ నగర్ కాలనీలో పారిశుధ్య, ఇంజినీరింగ్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ మార్నింగ్ వాక్ చేపట్టారు. కాలనీలో సమస్యలను తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ప్రతికాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా పనిచేస్తున్నామన్నారు.

అటవీ శాఖ అధికారులకు సన్మానం

వనస్థలిపురం, మార్చి 18: సాహెబ్‌నగర్ కలాం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 201/1 లో రిజిస్ట్రేషన్లకు అటవీ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ నేపథ్యంలో బి.ఎన్.రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మంగళవారం అటవీ శాఖ అధికారులను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అందుకు సహకరించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డిని సాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పురుషోత్తంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, రఘురాం నేత, శ్రీధర్‌రావు, ధనరాజ్, రమణ విష్ణువర్ధన్‌రెడ్డి, కాంతరావు, ప్రభాకర్, కృష్ణారావు, నవీన్, వికాస్, సురేష్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

ఆర్కేపురం, మార్చి 18: ఆర్కేపురం డివిజన్లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో సామాజిక సేవావేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ దేవాదాయ శాఖ అధికారిణి ఉమారాణి, జగిని రమేష్, తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, సాయి కుమార్, రాజు శ్రీవాత్సవ్, లింగస్వామి, మంచుకొండ శ్రీనివాస్, ప్రశాంత్, శ్యామ్ సుందర్, విజయ్‌భారత్, హరీష్‌కుమార్, భగత్, మల్లేష్, ఉమా మహేశ్వరి, విజయ లక్ష్మి, నీలిమ, రాధ, విద్యా రెడ్డి, జయంతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవం ఊరేగింపులో పాల్గొన్న చిలుకమధుర ఉపేందర్‌రెడ్డి